
దుర్గానగర్‌లో అమ్మవారికి ప్రత్యేక పూజలు


నార్సింగిలో..


మణికొండ హుడా కాలనీలో..


నార్సింగిలో..

దుర్గామాత దర్శనం.. పులకించిన భక్తజనం



రాజేంద్రనగర్‌: నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాజేంద్రనగర్‌ డివిజన్‌ పరిధిలోని అమ్మవారి దేవాలయాలతో పాటు మండపాలు ఆదివారం కిటకిటలాడాయి. ఉదయం నుంచి రాత్రి వరకు నిర్వహించిన పూజా కార్యక్రమంలో స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కుంకుమార్చన,హోమాలు,అన్నదాన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు.

మణికొండ: దసరా నవరాత్రి అమ్మవారి పూజలు మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో ఘనంగా కొనసాగుతున్నాయి. మణికొండ, పుప్పాలగూడ, నెక్నాంపూర్‌, నార్సింగి, మంచిరేవుల, గండిపేట, కోకాపేట, ఖానాపూర్‌, వట్టినాగులపల్లి, గొలిదొడ్డి, మిర్జాగూడ తదితర గ్రామాలలో నెలకొల్పిన అమ్మవారి ప్రతిమల వద్ద ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం నాలుగో రోజు అమ్మవారు లలితా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రతి రోజు రాత్రికి భజనలు, అమ్మవారి కీర్తనలు పాడే కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నార్సింగి లక్ష్మమ్మ దేవాలయం ఆవరణలో అమ్మవారి జాగరణ కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి నిర్వహించారు. నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్‌ అధ్యక్షుడు కె. అశోక్‌యాదవ్‌ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని రాత్రంతా అమ్మవారి పాటలతో జాగరణ చేశారు.

అత్తాపూర్‌: దేవీ శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా రాజేంద్రనగర్‌ సర్కిల్‌ పరిధిలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. అత్తాపూర్‌, హైదర్‌గూడ, శివరాంపల్లి, భవానీ కాలనీ, లక్ష్మీనగర్‌, రెడ్డి బస్తీ, కృష్ణానగర్‌ తదితర ప్రాంతాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అన్నపూర్ణా దేవిగా అమ్మవారు..

శంషాబాద్‌: పట్టణంలోని ధర్మగిరి దేవాలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమాలను ఆలయ ట్రస్టీ శివదత్తసాయి, స్వాతి దత్తులు పర్యవేక్షించారు.


బుద్వేల్‌లో..


కోట మైసమ్మ దేవాలయం వద్ద హారతి


మణికొండ క్వార్టర్స్‌లో


జాగరణలో కాంగ్రెస్‌ అధ్యక్షుడు అశోక్‌యాదవ్‌


బుద్వేల్‌ పోచమ్మ దేవాలయంలో..


కవ్వగూడలో పూజలు నిర్వహిస్తున్న బాల్‌రాజ్‌

తొండుపల్లిలో ఫుట్‌ఓవర్‌ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి


ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు

శంషాబాద్‌: తొండుపల్లిలో జాతీయ రహదారిని దాటేందుకు ఫుట్‌ ఓవర్‌ బ్రిడ్జీని ఏర్పాటు చేయాలని కౌన్సిలర్‌లు పి. లావణ్యశ్రీనివాస్‌గౌడ్‌, రాణిలు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. తొండుపల్లిలో స్కూల్‌కు సమీపంలోనే ప్రస్తుతం ఫ్లైఓవర్‌ అందుబాటులోకి రానుండడంతో వాహనాల వేగంగా వేగంగా వెళ్లే క్రమంలో రోడ్డు దాటే పరిస్థితి లేదన్నారు. ఇక్కడే ప్రతిరోజు వందల సంఖ్యలో విద్యార్థులు రోడ్డు దాటుతుంటారని తెలిపారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఫుట్‌ఓవర్‌ బ్రిడ్జీ ఏర్పాటు చేయాలని విన్నవించారు. ప్రవీణ్‌గౌడ్‌, దొడ్డ పెంటయ్య, కొండ దర్శన్‌, భీమ్‌రాజ్‌, నాగరాజు తదితరులున్నారు.

పోచమ్మ దేవాలయంలో నిత్యాన్నదానం


హైదర్‌గూడలో కొలువుదీరిన అమ్మవారు


బుద్వేల్‌లో పూజల్లో పాల్గొన్న భక్తులు

రాజేంద్రనగర్‌: శ్రీ పోచమ్మ దేవాలయంలో దసరా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ అన్నపూర్ణదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అంతకుముందు అమ్మవారి అలంకరణ, నిత్య హోమం, నిత్య కుంకుమార్చన, నిత్య అన్న ప్రసాదం తదితర పూజ కార్యక్రమంలో అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాన్ని పొందుతున్నారు. తొమ్మిది రోజుల పాటు నిత్య అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారని పోచమ్మ ఆలయ కమిటీ నిర్వాహకులు శెట్టిగారి నరేందర్‌ ఆలియాస్‌ చిన్న తెలిపారు.


అన్నదానంలో పాల్గొన్న భక్తులు

ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు


పోచమ్మ కాలనీలో పూజలు చేసి బతుకమ్మ ఉత్సవాలను ప్రారంభించిన వైస్‌ చైర్మన్‌ నరేందర్‌రెడ్డి


మణికొండ క్వార్టర్స్‌ వద్ద..

మణికొండ: దసరా నవరాత్రులలో బాగంగా మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో పోచమ్మ కాలనీ, మణికొండ క్వార్టర్స్‌, బీరప్ప దేవాలయం, ల్యాంకోహిల్స్‌ హనుమాన్‌ దేవాలయాల వద్ద ఆదివారం రాత్రి బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. రంగు, రంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి వాటిని ఆయా ప్రాంగణాలకు తీసుకుని వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాటి చుట్టూ ఆట, పాటలతో బతుకమ్మ ఆడారు. వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా కౌన్సిలర్‌లు శైలజ, వందననగేష్‌, బి.శ్వేతర వికాంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌ మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డిలు ఏర్పాట్లు చేశారు. బతుకమ్మ ఉత్సవాలను మున్సిపల్‌ వైస్‌ చైర్మెన్‌ కె. నరేందర్‌రెడ్డి పూజలు చేసి ప్రారంభించారు.


పోచమ్మ దేవాలయం వద్ద..

ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు సన్మానం



శంషాబాద్‌: శంషాబాద్‌ నూతన పురపాలక సంఘం కార్యాలయం భవన నిర్మాణానికి సహకరించి భవన నిర్మాణం పూర్తి చేసిన సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కౌన్సిలర్‌ మేకల వెంకటేష్‌ ముదిరాజ్‌ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యేను శాలువాలు వేసి పూలదండలతో సన్మానం చేశారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం



మణికొండ: పేదరికంతో పాఠశాల ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్న ఓ విద్యార్థికి మణికొండ వాసవి వెల్ఫేర్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తు ఓ ప్రైవేటు పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న రాజ్‌కుమార్‌కు వారు ఆదివారం రూ. 10వేలను అందించారు. కార్యక్రమంలో అసోసియేషన్‌ అధ్యక్షుడు వి.యాదగిరి పాల్గొన్నారు.

సైలెన్సర్లు మార్చిన వారికి జరిమానా


వాహనాన్ని పరిశీలిస్తున్న ట్రాఫిక్‌ ఆర్‌ఐ నర్సింహగౌడ్‌

మైలార్‌దేవ్‌పల్లి: ద్విచక్రవాహనాల సైలెన్సర్లను మార్చి రోడ్లపై అధిక శబ్దం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై ట్రాఫిక్‌ పోలీసులు దృష్టి సారించారు. ప్రత్యేక డ్రైవ్‌ నిర్వహించి ఆరు ద్విచక్రవాహనదారులకు జరిమానా విధించినట్లు ఇన్‌స్పెక్టర్‌ కిరణ్‌ కుమార్‌ తెలిపారు. శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు ప్రత్యేక డ్రైవ్‌ నిర్వహించామన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన



గోల్కొండ: బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని బీజేపీ ఓబీసీ మోర్చా నాయకుడు, మాజీ కార్పొరేటర్‌ సి.ఉదయ్‌కుమార్‌ అన్నారు. బీజేపీ గోల్కొండ జిల్లా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఆదివారం గుడిమల్కాపూర్‌ పూలే చౌరస్తా వద్ద బీజేపీ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రధాని మోదీ పాలనలో దేశం ఎంతగానో అభివృద్ధి చెంది అగ్రదేశాల సరసన నిలిచిందన్నారు. బీజేపీ కిసాన్‌ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవర శ్రీనివాస్‌, రాధాకిషన్‌యాదవ్‌, డిజ్వర్‌సింగ్‌, సుధాకర్‌యాదవ్‌, ప్రభు పూజారి తదితరులున్నారు.

క్రమశిక్షణకు మారుపేరు ఆర్‌ఎస్‌ఎస్‌


ఆర్‌ఎస్‌ఎస్‌ విజయదశమి ఉత్సవంలో ఆయుధపూజ చేస్తున్న దృశ్యం


శంషాబాద్‌: క్రమశిక్షణకు రాష్ట్రీయ స్వయం సేవక్‌ సంఘ్‌ మారుపేరులాంటిందని హిందువికాస్‌ గణేష్‌ ఉత్సవ సమితి అధ్యక్షుడు దేవిరెడ్డి రఘునాథ్‌ రెడ్డి అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్‌ ఆధ్వర్యంలో పట్టణంలో విజయదశమి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిశుమందిర్‌ పాఠశాల నుంచి ఆర్‌బీనగర్‌ హనుమాన్‌ మందిరం మైదానం వరకు పథసంచలన్‌ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 99 ఏళ్లుగా ఆర్‌ఎస్‌ఎస్‌ జాతీయసమైక్యత, నిస్వార్థ సేవాభావాలను నిర్మాణం చేస్తోందన్నార. అనంతరం ఆయుధపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్‌ దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్‌ ఆయుష్‌, మల్‌రెడ్డి బల్వంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్‌ ఆనంద్‌పై చర్యలు తీసుకోవాలి


అదనపు డీసీపీకు ఫిర్యాదు చేస్తున్న మసీదు నిర్వహణ కమిటీ ప్రతినిధులు

గోల్కొండ: మహ్మద్‌ ప్రవక్తను కించపరిచే విధంగా మాట్లాడిన దాసన్‌ దేవీ ఆలయానికి చెందిన యతీ నర్సింగానంద్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కార్వాన్‌ నియోజకవర్గానికి చెందిన వివిధ మజీదు నిర్వహణ కమిటీ వారు కోరారు. ఈ మేరకు కార్వా మసీదు అధ్యక్షుడు అజీజ్‌ఖాన్‌ పటాన్‌ ఆధ్వర్యంలో మసీదుల నిర్వహణ కమిటీల వారు ఆదివారం సౌత్‌ వెస్ట్‌ జోన్‌ అదనపు డీసీపీ మహ్మద్‌ అశ్వాక్‌కు ఫిర్యాదు చేశారు. దేశంలో హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెట్టేందుకు ఇటువంటి ప్రకటనలు నర్సింగానంద్‌ అవివేకానికి నిదర్శనం అని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. గోల్కొండ, కార్వాన్‌, లంగర్‌హౌస్‌, టోలిచౌకీ, నానల్‌నగర్‌ డివిజన్‌లకు చెందిన జామా మసీదు నిర్వహణ కమిటీ ప్రతినిధులు ఉన్నారు.

సనాతన హైందవ ధర్మాన్ని రక్షించుకోవాలి





మొబైల్‌ అప్లికేషన్‌ను ప్రారంభిస్తున్న వివిధ సంఘాల ప్రతినిధులు

గన్‌ఫౌండ్రీ: సనాతన హైందవ ధర్మాన్ని రక్షించుకోవాలని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం బషీర్‌బాగ్‌లో గ్లోబల్‌ హిందూ ఫెడరేషన్‌ ఆధ్వర్యంలో రూపొందించిన మొబైల్‌ అప్లికేషన్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా హిందూ సంస్థలను ఏకతాటిపైకి తీసుకురావడంలో మొబైల్‌ అప్లికేషన్‌ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సమాజంలో ఐక్యత, సహకారం పెంచే విధంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ మహరాజ్‌ ఫౌండేషన్‌ వ్యవస్థాపకులు, గ్లోబల్‌ హిందూ ఫెడరేషన్‌ చైర్మన్‌ సిడి.చహవాన్‌, సుభాష్‌ అగర్వాల్‌, కమ్లేష్‌ మహాజ్‌, బంగారయ్య శర్మ, జిగ్నేష్‌ జోషి తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

గోల్కొండ: నిస్వార్థంగా సమాజ సేవ చేసే వారికి ఎప్పుడు సమాజంలో గౌరవం ఉంటుందని తెలంగాణ ఫ్యామిలీ కౌన్సెలింగ్‌ ఆర్గనైజేషన్‌ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహ్మద్‌ ఇస్మాయిల్‌ అన్నారు. ఇంటర్నేషనల్‌ హ్యూమన్‌ రైట్స్‌ ఆర్గనైజేషన్‌ వారు తెలంగాణ హ్యూమన్‌ రైట్స్‌ అధ్యక్షుడు మహ్మద్‌ నజీబ్‌కు గౌరవ డాక్టరేట్‌ ప్రకటించిన సందర్భంగా ఆదివారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహ్మద్‌ ఇస్మాయిల్‌ మాట్లాడుతూ.. రెండు దశాబ్దాలుగా నిరుపేదలకు అండగా ఉంటూ వారికి సేవలు అందిస్తూ మహ్మద్‌ నజీబ్‌ ముందుకు సాగుతున్నారన్నారు. మహ్మద్‌తౌఫిక్‌, ఖాలేద్‌ అలీఖాన్‌, సయ్యదాసాదియా, ఫహాద్‌, మజీద్‌, హసీద్‌, షెబాజ్‌ తదితరులున్నారు.

ముగిసిన వన్యప్రాణి వారోత్సవాలు

గచ్చిబౌలి: వన్యప్రాణి వారోత్సవాలు, పాలపిట్ట పండగలో సందర్శకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కొత్తగూడలోని బొటానికల్‌ గార్డెన్‌లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న వన్యప్రాణి వారోత్సవాలు ఆదివారం ముగిశాయి. సందర్శకులు ప్రకృతిని, పక్షులను కెమెరాల్లో బంధించారు. సైక్లింగ్‌ పోటీల్లో పెద్దలతో పాటు చిన్నారులు హుషారుగా పాల్గొన్నారు. పర్యావరణ ప్రాముఖ్యత, పాముల పాత్ర, పాము కాటుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్నేక్‌ షోలో వివరించారు. కార్యక్రమంలో టీజీఎఫ్‌డీసీ ఎకోటూరిజం డైరెక్టర్‌ రంజిత్‌ నాయక్‌, అసిస్టెంట్‌ డైరెక్టర్‌ తనూజ, ప్లాంటేషన్‌ మేనేజర్‌ లక్ష్మారెడ్డి, ఎఫ్‌ఆర్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌ ఎల్‌ఓసీ అందజేత



శంషాబాద్‌: పట్టణంలోని శివాజీ బస్తీకి చెందిన ఎస్‌. గిర్మాజీ నిమ్స్‌ వైద్యశాలలో చికిత్స నిమిత్తం రహదారులు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సిఫార్సు మేరకు రూ. 2 లక్షల ఎల్‌ఓసీ అందింది. స్థానిక సీనియర్‌ కాంగ్రెస్‌ నాయకులు మహ్మద్‌ తాజ్‌బాబా ఈ మేరకు సీఎం పేషి నుంచి వచ్చిన హామీ పత్రాన్ని రోగికి అందజేశారు. కార్యక్రమంలో ఎం.కే జహీర్‌భాయి, బాసిత్‌, చింటు, ఫరీదుద్దీన్‌ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు


కిస్మత్‌పూర్‌లో దుర్గామాత పూజల్లో ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌, కార్పొరేటర్‌ గోకరి శ్రీలతసురేష్‌గౌడ్‌ తదితరులు

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్‌ కార్పొరేషన్‌ పరిధిలోని కిస్మత్‌పూర్‌లో దుర్గామాత ఆలయం వద్ద దేవీనవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరిగాయి. రాజేంద్రనగర్‌ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌, కార్పొరేటర్‌ గోకరి శ్రీలతసురేష్‌గౌడ్‌లు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాజీ ఎంపీపీ మల్లేష్‌ముదిరాజ్‌, కార్పొరేటర్‌ సాగర్‌గౌడ్‌, కోఆప్షన్‌ సభ్యులు జగదీష్‌, మార్కెట్‌ కమిటి డైరెక్టర్‌ రాజునాయక్‌ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి


రాజు(ఫైల్‌)

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో లారీ ఢీకొనడంతో ఓ యువకుడు మృతిచెందాడు. ఇన్‌స్పెక్టర్‌ నరేందర్‌ తెలిపిన వివరాల మేరకు.. అత్తాపూర్‌ ప్రాంతానికి చెందిన రాజు(36) సెంట్రింగ్‌ లేబర్‌ పని చేస్తున్నాడు. ఆరాంఘర్‌ నుండి చంద్రాయణ గుట్ట వైపు తన స్నేహితుడు రమేష్‌ (50)తో కలిసి ఆదివారం ఉదయం ఆరు గంటల ప్రాంతంలో వెళ్తున్నాడు. దుర్గానగర్‌ సిగ్నల్‌ వద్ద వేగంగా దూసుకొచ్చిన లారీ బైక్‌ ను ఢీ కొంది. డ్రైవింగ్‌ చేస్తున్న రాజుపై నుండి లారి ముందు చక్రం వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు ఘటన స్థలికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

13న నూతన కమిటీ ఎన్నిక

నాంపల్లి: సుబై జమాయత్‌ అహ్లే హదీస్‌ తెలంగాణ కమిటీ ఎన్నికలు ఈ నెల 13న ఉదయం 9 గంటలకు లంగర్‌హౌస్‌లోని మసీద్‌-ఏ-మహ్మదీయలో జరుగుతాయని అడ్‌హక్‌ కమిటీ కన్వీనర్‌ సాలేహ్‌ మెహిదీ అల్‌యాఫ్రీ ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌, సికింద్రాబాద్‌ ప్రాంతాలకు చెందిన సభ్యులు ఎలక్షన్‌కు హాజరుకావాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఆధార్‌కార్డును వెంట తీసుకుని రావాల్సి ఉంటుందని, ఈ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని కోరారు.

గోల్కొండలో శాంతి ర్యాలీ



గోల్కొండ: మహ్మద్‌ ప్రవక్తను అవమాన పరిచేలా యతీ నర్సింగానంద్‌ ఇచ్చిన ప్రకటనను నిరసిస్తూ గోల్కొండలో ఆదివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. అఖిల భారత కీరత్‌ కమిటీ అధ్యక్షుడు, కుతుబ్‌షాహీ ఈద్గా ఖతీబ్‌ మౌలానా కారీ సయ్యద్‌ మతీన్‌ ఆలీషా ఖాద్రీ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ బంజారి దర్వాజ వద్ద గల కుతుబ్‌షాహీ ఈద్గా గేటు నుంచి రిసాల బజార్‌ గుండా గోల్కొండ కోట వరకు సాగింది. ఆయన మాట్లాడుతూ.. ఇటువంటి ప్రకటనలు దేశంలో అస్థిరత పెంచేందుకు దోహదపడే ప్రమాదం ఉందన్నారు. ఈ శాంతి ర్యాలీలో పాషాభాయ్‌, షకీల్‌ అలీఖాన్‌ తదితరులున్నారు.

అక్రమంగా బాణాసంచా నిల్వ చేసిన ఇంటిపై పోలీసుల దాడి

డబీర్‌పురా: దసరా, దీపావళి పండుగను పురస్కరించుకొని అక్రమంగా బాణా సంచా నిలువ చేసిన ఓ ఇంటిపై సౌత్‌ జోన్‌ టాస్క్‌ ఫోర్స్‌ పోలీసులు, మీర్‌చౌక్‌ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఓ వ్యక్తిని అరెస్ట్‌ చేసి అతని వద్ద నుంచి రూ.1.50 లక్షల విలువ చేసే వివిధ రకాల బాణా సంచాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. మీర్‌చౌక్‌ ఆలిజాకోట్లా ప్రాంతానికి చెందిన శివ కుమార్‌ గోయల్‌ (45) వాటర్‌ ప్లాంట్‌ వ్యాపారంతో పాటు సీజనల్‌ వచ్చే వ్యాపారాలను నిర్వహిస్తుంటాడు. కాగా శివ కుమార్‌ దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకొని ఎలాంటి లైసెన్స్‌, అనుమతులు లేకుండా తన ఇంట్లో అక్రమంగా వివిధ రకాల రూ.1.50 లక్షల విలువ చేసే బాణాసంచాలను నిలువ చేశాడు. విశ్వసనీయమైన సమాచారం అందుకున్న దక్షిణ మండలం టాస్క్‌ఫోర్స్‌ పోలీసులు మీర్‌చౌక్‌ పోలీసులతో కలిసి ఈ నెల 5న శివ కుమార్‌ ఇంటిపై దాడులు నిర్వహించారు. బాణాసంచాను స్వాధీనం చేసుకొని శివకుమార్‌ను అరెస్ట్‌ చేశారు.

హెచ్‌సీయూలో 'నేచర్‌వాక్‌'

రాయదుర్గం: హెచ్‌సీయూ విద్యార్థులు ఆదివారం క్యాంపస్‌లో 'టెంపుల్‌రాక్స్‌ పేరిట నేచర్‌ వాక్‌ నిర్వహించారు. దేశంలో విభిన్న ప్రాంతాలకు చెందిన విద్యార్థుల నడుమ స్నేహభావం పెంపొందించేందుకు ఎక్స్‌ప్లోరర్స్‌ ఆధ్వర్యంలో నేచర్‌వాక్‌, లేక్‌వాక్‌, రాక్‌ క్లైంబింగ్‌ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

